
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 16 నవంబర్ 2024



## అన్న ఎన్టీఆర్ క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా మోహన సాయి, పవన సాయి టూ వీలర్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో కాల్వ ఒడ్డు లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్మారకం గా నిర్వహిస్తున్న ఖమ్మం అన్న క్యాంటీన్ వ్యవస్థాపకులు నల్లమల్ల రంజిత్ చౌదరి నిర్వహిస్తున్న క్యాంటీన్ లో నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పోలూరి రమేష్ ,నెల్లురి సాయి రాజా నెల్లూరి వినోద్,రిషి మరియు సిబ్బంది చందు, మైఖేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అర్బన్ టౌన్ కార్యవర్గ సమావేశం



3

# అభినవ భగీరథునికి... అభినందనలు వెల్లువ.





### ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు.

### పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా.

సత్తుపల్లి నవంబర్15 ప్రజా జ్యోతి.

అభినవ భగీరథుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసి,ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక మంత్రి హోదా ఎలా ఉండాలి, అనేది వారిని చూసి నేర్చుకోవచ్చు అని, ఆడంబరానికి దూరంగా, అభివృద్ధి ధ్యేయంగా, ఏ కార్యక్రమం తలపెట్టిన ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడాలి,చిరస్థాయి చరిత్రలో నిలబడాలి ఆలోచన తప్ప, ఏమి ఆశించని అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరావు అని - మిగతా3లో

# వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి ..సిపిఎం

### 100 కోట్ల ప్రజాధనం నిరుపోయోగంగా 100 పడకల ఆసుపత్రి

మధిర ఎంప్లాయిస్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వం ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీగా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయక ులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధిర లో పేద ప్రజల కోసం ప్రభుత్వ వైద్యశాలను కోట్ల రూపాయల ఖర్చు చేసి సంవత్సరం క్రితం పూర్తి చేశారు, ప్రభుత్వ ఆసుపత్రికి కావలసినవి అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేశామని, సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని ప్రజాప్రతినిధులు అధికారులు తెలిపారు. అయినా కానీ నేటికీ ఆసు పత్రిని ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉందన్నారు. మధిర ప్రాం తంలోని ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో, యాక్సిడెంట్ కేసులు ఇతరాత్ర చిన్న చిన్న ఆపరేషన్ కోసంఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

3



# గేటు కారేపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు.













కారేపల్లి, నవంబర్ 15, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, ఆయన సతీమణి లలిత, కుమారుడు విగ్నేష్, కూతురు గాయత్రి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ముందుగా పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సాపట్టాభి రామారావు, పరస సనత్ కుమార్ దేవాదాయ శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ ఆధ్వర్యంలో పూజారి వలివేటి సురేంద్ర శర్మ పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో శివాలయంలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శివునికి పంచామృతవతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా శివుడు ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా దీవించాలని కోరుకున్నానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ట్రస్ట్ చైర్మన్, ఆలయ సిబ్బంది శాలువాలతో సన్మానించినారు. అనంతరం శివాలయం పక్కనే ఉన్నటువంటి అయ్యప్ప స్వాముల పీఠం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పెద్ద బోయిన ఉమా శంకర్, మేదర టోని, రాజ, ధారావత్ వినోద్, మల్లెల నాగేశ్వరరావు, బాణోతు సంతోష్, కడియాల సుధాకర్, గూగులోతు నాగవేణి, గూగుల్ భీముడు, హీరోలాల్, షఫీ, తొగర శ్రీను, గేట్ కారే పల్లి గ్రామస్తులు చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, జక్కుల కుమార్, నూకల రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు.





సత్తుపల్లి నవంబర్15 ప్రజా జ్యోతి. : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదిన వేడుకలను ఊరువాడ ఏకమయ్యే విధంగా ఘనంగా శుక్రవారం నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తూరు, యాతాలకుంట గ్రామంలో తుమ్మల అభిమానులు, కాంగ్రెస్ నాయకులు భారీ కేకులను కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. ఒకరికొకరు మిఠాయిలు పంపిణీ చేసుకొని తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు,తమ్మిన రవి, గొర్ల మారిరామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,మేక సతీష్ రెడ్డి, వెచ్చా రాంప్రసాద్, తురసా భాను, మండే నరసింహారావు,తాటి మోహన్రావు,చింతల లక్ష్మీనారాయణ,పల్లె రామకృష్ణ, దేశి రెడ్డి వెంకట్రామిరెడ్డి, అయినంపూడి శ్రీనివాసరావు, నాగు, గొర్లమారి నాగిరెడ్డి,కొప్పుల దామోదర్ రెడ్డి, అయినంపూడి జ్యోతి,రాధ, చెరుకూరి నరసారెడ్డి,బొమ్మ రెడ్డి వెంకట్ రెడ్డి,కొప్పుల శ్రీనివాస్ రెడ్డి,కొప్పుల దామోదర్ రెడ్డి,కాంగ్రెస్

## రోడ్లు, కరెంటు కావాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం.



కారేపల్లి, నవంబర్ 15, ప్రజాజ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలోని శివాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించుటకు వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ దంపతులతో వచ్చినారు. ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం పరస ట్రస్టు చైర్మన్ పరసపట్టాభిరామారావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్, సంతోష్ల ఆధ్వర్యంలో గేటు కారేపల్లి, దుబ్బ తండా గ్రామపంచాయతీల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు గేటు కారేపల్లి నుంచి శివాలయం వద్దకు కరెంటు, తారు రోడ్డు, గేట్ కారేపల్లి నుంచి స్మశాన వాటిక వరకు తారు రోడ్డు నిర్మించాలని, వయా గేటు కారేపల్లి కమలాపురం మీదుగా ఇల్లందు నుంచి డోర్నకల్ వరకు ఆర్టీసీ బస్సు వేయించాలని వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉన్నత అధికారులతో ఫోన్లో సంప్రదించి వెంటనే రోడ్లకు ఎస్టిమేషన్ తీసుకోని అమలు చేయాలని, ఆర్టీసీ బస్సును వారం రోజుల్లో వెయ్యాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గేటు కారేపల్లి, దుబ్బ తండ గ్రామపంచాయతీల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్న ఎన్టీఆర్ క్యాంటీన్ లో అన్నదాన కార్యక్రమం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా మోహన సాయి, పవన సాయి టూ వీలర్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో కాల్వ ఒడ్డు లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు స్మారకం గా నిర్వహిస్తున్న ఖమ్మం అన్న క్యాంటీన్ వ్యవస్థాపకులు నల్లమల్ల రంజిత్ చౌదరి నిర్వహిస్తున్న క్యాంటీన్ లో నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పోలూరి రమేష్ ,నెల్లురి సాయి రాజా నెల్లూరి వినోద్,రిషి మరియు సిబ్బంది చందు, మైఖేల్, పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



మధిర ఆర్సి ప్రజాజ్యోతి : మధిర పట్టణ సెక్షన్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఆత్కూరు గ్రామంలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ఫారముల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ సెక్షన్ ఏ ఈ ఎస్. అనిల్ కుమార్, ఎస్ ఎల్ ఐ శ్యామ్, లైన్ ఇన్స్పెక్టర్ హుస్సేన్, లైన్ ఇన్స్పెక్టర్ రాజారత్నం, జేఎల్ఎం బాబురావు మరియు ఈదర కొండలరావు రావు తో పాటు ఆత్కూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం అర్బన్ టౌన్ కార్యవర్గ సమావేశం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఖమ్మం అర్బన్ టౌన్ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ టౌన్ నుండి 4000 వేల సభ్యత్వాలు పూర్తి చేసి ఖమ్మం కార్పొరేషన్ లో లిఅత్యధిక సభ్యత్వాలు చేసినటువంటి టౌన్ గా అర్బన్ టౌన్ నిలిచినందున అర్బన్ టౌన్ లో ఉన్నటువంటి పోలింగ్ బూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య రాష్ట్ర నాయకురాలు దొడ్డ అరుణ, మంద సరస్వతి, మోహన్ నాయక్, కంప సాటి అంజన్న , నీలిమ పల్లపు వెంకన్న, హుస్సేన్, సీతారాములు, వీరయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ...ఎంఎల్ఏ మట్టా.

## 27మందికి 8.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.



సత్తుపల్లి నవంబర్15 ప్రజా జ్యోతి. నిరుపేదలు అయి వుండి కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 27 మందికి రు.. 8,46,500 లక్షల రూపాయల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వము ప్రతి ప్రతినిరుపేదకు లబ్ధి చేకూరేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందిస్తూ, నేరుగా వారికి అందే విధంగా చేస్తున్నారని, సర్వేలు పూర్తయిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను ఏర్పాటు చేస్తామని, 2 లక్షల రుణమాఫీని, దాన్యం కొనుగోలు కేంద్రాలు,500 రూపాయలు రైతుకు బోనస్, 200 యూనిట్లు ఉచిత కరెంట్,ఉచిత బస్సు ప్రయాణం,మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ వంటి పథకాలతో నిరుపేదలకు లబ్ధించే కూరుతుందని, వీటి వలన మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఏది సాధించాలి అన్న కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల ప్రభుత్వము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు,భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,చల్లగుండ్ల నరసింహారావు,చలసాని సాంబశివరావు,డాక్టర్ నరసింహారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా, బట్ట చెన్నారావు యూనిస్ మానుకోట ప్రసాద్,రఫీ, గ్రాండ్ మౌలాలి,తోట సుజలా రాణి,కంటే నాగలక్ష్మి,పద్మజ్యోతి,శివ వేణు,వంగరి రాకేష్, యూనిస్,గోర్లమారి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్, మేక సతీష్ రెడ్డి, టోపీ శ్రీను, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా 50 డివిజన్ లో వికలాంగుడికి స్కూటీ బహుకరించిన 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా 50 వ డివిజన్లో యాక్సిడెంట్లో లో తన రెండు కాళ్లు కోల్పోయిన దావా నాగేశ్వరరావు అనే తెలంగాణ ఉద్యమకారుడు కి స్కూటర్ని బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు పువాల దుర్గాప్రసాద్ గారు మరియు నగర మేయర్ నీరజ, కమ్మర్తపుమురళి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్ పైడిపల్లి సత్యం పాల్గొని స్కూటర్ని అందజేయడం జరిగింది వారు మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ని అభినందించారు అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఇంకా ప్రజలకి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని కోరుకున్నారు .ఈకార్యక్రమంలో 50 వ డీవిజన్ నాయకులు సురపునేని బాబురావు ,వల్లూరుపల్లి అజయ్ ,వీరయ్య ,గంట భీమయ్య పెరుమల్ల నరేష్ బీసీ సెల్ నాయకులు వేల్పుల రామకృష్ణ మంది సాయి 50 వ డివిజన్ యూత్ బానోత్ రఘు, ఇసాక్, సాయి, పుల్లయ్య, రూపక్, నాని, పవన్, రవీందర్, అనిల్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి ..సిపిఎం

## 100 కోట్ల ప్రజాధనం

## నిరుపోయోగంగా 100 పడకల ఆసుపత్రి



మధిర ఆర్సి ప్రజా జ్యోతి : మధిర ఎంప్లాయిస్ కాలనీ వద్ద ఏర్పాటుచేసిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వం ప్రారంభించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీగా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధిర లో పేద ప్రజల కోసం ప్రభుత్వ వైద్యశాలను కోట్ల రూపాయల ఖర్చు చేసి సంవత్సరం క్రితం పూర్తి చేశారు, ప్రభుత్వ ఆసుపత్రికి కావలసినవి అన్నీ సౌకర్యాలను ఏర్పాటు చేశామని, సిబ్బందిని కూడా నియమించడం జరిగిందని ప్రజాప్రతినిధులు అధికారులు తెలిపారు. అయినా కానీ నేటికీ ఆసుపత్రిని ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉందన్నారు. మధిర ప్రాంతంలోని ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో, యాక్సిడెంట్ కేసులు ఇతరాద్ర చిన్న చిన్న ఆపరేషన్ కోసంఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన 100 పడకల ప్రభుత్వఆసుపత్రిని రాజకీయ పార్టీల విభేదాల కారణంగా ప్రారంభించటం లేదని ప్రజల వాపోతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని, ఆసుపత్రికి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, డాక్టర్ల సమయపాలన పాటించాలని, మందులు కొరత లేకుండా సప్లై చేయించాలని, మధిర సెంటర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను చిన్న చిన్న వైద్యానికి పిసి సెంటర్ గా ఉంచాలని,, తెలిపారు. వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించక పోతే త్వరలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు పడకండి మురళి, మందా సైదులు, పట్టణ కమిటీ సభ్యులు పాపినేని రామ నరసయ్య,, పుచ్చకాయల కిషోర్, పల్లికంటి విల్సన్, తేలపోలు రాధాకృష్ణ, పెంటి వెంకటరావు, కర్వేద గంగాధరరావు,అప్పల శ్రీనివాసరావు, శివయ్య మండల కమిటీ సభ్యులు ఓట్ల శంకర్రావు, షేక్ వద్దండు ,వడ్రానపు మధు, కుక్క మోహన్ రావు, ధనలక్ష్మి,వెంకట నరసయ్య, పట్టణ, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థులకు TOFEL, GRE, IELTS ఉచిత శిక్షణ.షేక్ మజీద్ పాషా.



కారేపల్లి, నవంబర్ 15,ప్రజా జ్యోతి:తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడి సర్కిల్ హైదరాబాద్ వారు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి నిర్వహించే TOFEL, GRE, IELTS పరీక్షలకు అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆశక్తి గల అభ్యర్థులు తాము అభ్యసించిన ధృవీకరణ జీరాక్స్ పత్రలు, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 30వ తేదీ లోపు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ 3వ అంతస్తు, జామియా నిజామియ కంప్లెక్స్, గన్ ఫౌండ్రి ఆబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇట్టి అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, మరియు పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర సమాచారం కొరకు 9000255330, 040 - 23236112 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# పసుమర్తి ఆధ్వర్యంలో తుమ్మల జన్మదిన వేడుకలు





## తుమ్మల జన్మదినం సందర్భంగా స్వాములకు బిక్ష ఏర్పాటు

కల్లూరు నవంబర్ 15(ప్రజా జ్యోతి): పసుమర్తి ఆధ్వర్యంలో పట్టణంలోఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని మండల, గ్రామ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం తుమ్మల జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయుకులు పసుమర్తి చందరరావు 300 మంది అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. స్వాములకు డాక్టర్ మట్టా దయానంద్ బిక్షను వడ్డించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,యూత్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, కాటేపల్లి రజిని స్వామి,మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్యాలయంలో తుమ్మల జన్మదిన వేడుకలు.

సత్తుపల్లి నవంబర్15 ప్రజా జ్యోతి. : పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదిన వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని,ఆయన కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే తుమ్మల తోనే సాధ్యమని,రాష్ట్రానికి ఏమి కావాలనేది ప్రణాళిక ముందే ఏర్పరచుకుంటారని,ఖమ్మం జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా ఆయన అభివృద్ధి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని, అభివృద్ధికి నిదర్శనం తుమ్మల అనే విధంగా ఆయన చిరునామా ఉంటుందని, ఒక మంత్రి ఎలా ఉండాలి అనే నిదర్శనానికి ప్రతినిధి అని అన్నారు. రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేసి,ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు,శివ వేణు, కిలారు వెంకటేశ్వరావు,టోపీ శ్రీను,మానుకోట ప్రసాద్, మట్టా




చెన్నారావు,కమల్ పాషా,రఫీ,దొడ్డ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,దోమా దీపక్,డైరెక్టర్లు వ్యవసాయ మార్కెట్ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# తల్లాడ కాంగ్రెస్ లో ఐక్యతరాగం..



## మంత్రి తుమ్మల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..

తల్లాడ, నవంబర్ 15 (ప్రజాజ్యోతి న్యూస్): లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్గాలకతీతంగా నాయకులందరూ ఐక్యతారాగం పాటించారు. ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి తుమ్మల మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా రైతులకు పెద్దపీట వేస్తూ రుణమాఫీ మహోత్తర కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, దగ్గుల రఘుపతి రెడ్డి, కుమ్మినేని ప్రభాకర్ రావు, దీవేల కృష్ణయ్య, అనుమోలు బుద్ధిసాగర్, పగడాల లచ్చిరెడ్డి, వేమీ రెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల నాగిరెడ్డి, దుండేటి కేశవరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, తాళ్ల జోసెఫ్, తూము వీరభద్రరావు, గణేశుల రవి, గోవిందు శ్రీనివాసరావు, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, పొన్నం కృష్ణయ్య, పస్తాం మద్దిరామయ్య, మోకర ప్రసాద్, యుగంధర్, ఐండి బాలశౌరి, సూదా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా బీర్సా ముండా జయంతి వేడుకలు.



కారేపల్లి,నవంబర్15,ప్రజా జ్యోతి:ఆదివాసీ హక్కుల పోరాట సమితి( తుడుందెబ్బ )ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి మండలం కేంద్రం కారేపల్లి లో 150 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూనం శివరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భగవాన్ బీర్సా ముండా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శివరామ్ మాట్లాడుతూ బీర్సా ముండా చేసిన తన పోరాటాన్ని ప్రకృతిని పరిరక్షించాల్సిన అవసరాన్ని ,పర్యావరణ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ,పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పోరాట స్ఫూర్తి తో కొనసాగించాలని ఆయన చరిత్రను తెలియ పరిచేందుకు గాను 2021 ,జన జాతీయ దివాస్ గా నవంబర్ 15 న బీర్సా ముండా జయంతిని ప్రకటించడం జరిగింది. ఈ రోజు మండలంలోని గ్రామ పంచాయతిలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించట ఈ గ్రామ సభలో అటవీ హక్కుల చట్టం, పైసా చటం,1/70 చట్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. భగవాన్ బీర్సా ముండా తన పోరాటం సంస్కృతి సంప్రదాయం తో హక్కులు చట్టాలను కాపాడుకోవడం కోసం బ్రిటీష్ అధికారులపై తిరుగుబాటు తో పోరాటం కొనసాగించారు. స్థానిక గ్రామాలను ఏకం చేసి తన పోరాటాన్ని బ్రిటిష్ అధికారుల పై మొట్ట మొదట పోరాటం చేసిన వ్యక్తి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవటానికి ఆదివాసీ యువత బీర్సా ముండా స్ఫూర్తి తో ఉద్యం కొనసాగించాలని ఆదివాసీలు తమ హక్కులు చట్టాలను సాధించు కోవటం కోసం ముందు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కల్తి రాంప్రసాద్, ఈసాల రాంబాబు , ఈసం భాస్కర్, ఎదలపల్లి శ్రీనివాస్, గలిగే జయమ్మ, ఈసాల వెంకన్న, ఈసం వెంకన్న, ఈసాల భరత్, ఉదయ్, సాయి కృష్ణ, కాంతు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 ఉద్యోగం సాధించిన షేక్. అర్షద్..

### ఒకే కుటుంబంలో నలుగురు ఉద్యోగులు..



తల్లాడ, నవంబర్ 15 (ప్రజాజ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన షేక్ అర్షద్ తండ్రి ఫకీర్ అహ్మద్ గ్రూప్ ఫోర్ ఉద్యోగం సాధించాడు. గ్రూప్ 4 ఫలితాలు శుక్రవారం ప్రకటించగా గ్రామానికి చెందిన అర్షద్ ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయిలో 1084 ర్యాంకు సాధించాడు. ఫకీర్ అహ్మద్ జిల్లా జైలు శాఖలో జైలర్ గా పనిచేస్తూ ఏడు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందగా పెద్ద కుమారుడు షేక్ ఇర్షాద్ కల్లూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తుండగా మూడో కుమారుడు షేక్ ఖలీదు డిసిసిబి బ్యాంకులో స్టాఫ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఒకే కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు రావడంతో ఆనందంగా ఉన్నా తండ్రి ఇటీవల మృతి చెందటంతో బాధ కూడా ఉంది. ఈ సందర్భంగా అర్షద్ ను పలువురు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

సత్తుపల్లి నవంబర్15 ప్రజా జ్యోతి. శనివారం పట్టణంలో సత్తుపల్లి సబ్ స్టేషన్ 33/11 మెయింటెన్స్ నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని,పట్టణ ఏఈ శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 నుండి 10:30 వరకు కళాభారతి,కల్ప తరువు, అవని వెంచర్,లలిత కుమారి హాస్పిటల్,జూపల్లి కంటి హాస్పిటల్,మహాత్మా గాంధీ,రామాలయం,వాణి విద్యాలయం,కృషి రోడ్లలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి.



సత్తుపల్లి నవంబర్15 ప్రజా జ్యోతి. : కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ ఐ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం,మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన వెలిశాల రాజ (34) తన ద్విచక్ర వాహనం పై భార్య కావ్య ను తీసుకొని సత్తుపల్లి నుండి రేజర్ల వైపు వెళుతుండగా ఎన్టీఆర్ నగర్ సమీపాన కారు వచ్చి వేగంగా ఢీకొనడంతో రాజ కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రధమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా, పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. భార్య కావ్యకు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



మధిర ఆర్ సి బజాజ్ : గట్టిగుండే విద్యాసాగర్ జయంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. స్నేహితులు.. కార్యక్రమంలో విద్యాసాగర్ స్నేహితులు పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించిన విద్యాసాగర్ కుటుంబ సభ్యుల కు, స్నేహితులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా... అయ్యప్ప స్వాములు పాదయాత్ర





పెనుబండి నవంబర్ 14 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని మణికంఠ అయ్యప్ప పీఠం అయ్యప్ప స్వాములు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా 18వ మహా పడి నాగుల నాగేశ్వరరావు స్వామి (మిల్క్ స్వామి) వారి ఆధ్వర్యంలో పెనుబల్లి లోని మణికంఠ అయ్యప్ప పీఠం నుండి బయలుదేరి నీలాద్రిశ్వర ఆలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో పెనుబల్లి గ్రామంలోని పీఠం స్వాముల తో పాటుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. హిందువులంతా జరుపుకునే పండుగల్లో కార్తీక పౌర్ణమి అత్యంత ముఖ్యమైనది అని చెప్పవచ్చు. కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమిని కార్తీక పౌర్ణమి అంటారు. ఇది అత్యంత పవిత్రమైనది. శివ భక్తులకు ముఖ్యంగా ఈ కార్తీకమాసం చాలా పవిత్రమైనది. మణికంఠ అయ్యప్ప పీఠం గురుస్వామి మోదుగుముడి మాధవరావు స్వామి శివపార్వతుల చిత్రపటంతో పీఠం నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రలో చిన్న చిన్న సమూహాలుతో మమేకమై వందలాదిగా భక్తులు, స్వాములు మహాశివుడిని దర్శించుకున్నారు. దారి పొడవునా పాదయాత్రికులకు ఆ ప్రాంత భక్తులు ఘన స్వాగతం పలికారు. యాత్రికులకు పార్థసారథి పురం పీఠం గురు స్వామి పాలు పండు అందజేశారు. బొర్రా కోటేశ్వరరావు యాత్రికులకు పండ్లును అందజేశారు. ఆలయాన్ని చేరుకున్న యాత్రికులు అయ్యప్ప శరణాలు, శివనామ స్తుతితో ఆలయ ప్రాంగణం మారుమరోగింది. దర్శనానంతరం పుణ్యక్షేత్రంలో స్నానం గావించి స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం నాగుల నాగేశ్వరరావు స్వామి (మిల్క్ స్వామి) ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో యాత్రికులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

---

# శ్రమజీవుల శ్రమను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారాలు



### మెడలో పుస్తెలతాడు వ్యవసాయ భూమి పట్టాలు పెట్టి వడ్డీ చెల్లించిన కూలీలు

### అసలు 15 వేలు తీసుకుంది ఏడు నెలలకు 42 వేలు కట్టమని ఒత్తిడి చేస్తున్నారని బాధితుల ఆందోళన

### వడ్డీ వ్యాపారుల ఒత్తిడితో ఆత్మహత్య శరణ్యం అంటున్న బాధితులు

తిరుమలాయపాలెం, నవంబర్ 15, ప్రజా జ్యోతి : కుటుంబ అవసరాలు తెలుసుకొని డబ్బు ఆశ చూపించి డబ్బులు ఇచ్చిన తర్వాత అధిక వడ్డీలు వసూలు చేస్తూ శ్రమజీవుల శ్రమను వడ్డీ రూపంలో దోచుకుంటూ వ్యవసాయ కూలీలను బజారుకు విడుస్తున్నారు కొందరు వడ్డీ వ్యాపారులు బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన గుడిపాటి ఉమా, రామస్వామి వాణి, మాగి వెంకన్న, అన్నపురెడ్డి రాజేశ్వరి, అనే వడ్డీ వ్యాపారులు వ్యవసాయ కూలీల రక్తాన్ని తాగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదే గ్రామానికి చెందిన మాగి నాగలక్ష్మి, సత్యపురి పద్మ, మాగి లక్ష్మణ్, మరికొందరు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మాగి నాగలక్ష్మి సుమారు 7 నెలల క్రితం 15000 రూపాయలు కుటుంబ అవసరాల నిమిత్తం రామస్వామి వాణి దగ్గర అప్పుగా తీసుకోనగా ఏడు నెలలకు గాను 42,000 వడ్డీ వెయ్యగా కొంత చెల్లించగా అసలు 15000 వడ్డీ 42000 మొత్తం 52000 కట్టమని ఒత్తిడి తెస్తుందని మా కుటుంబం మొత్తం మందు తాగే పరిస్థితి వచ్చిందని వడ్డే వ్యాపారాలతో మా కుటుంబానికి రక్షణ కల్పించాలని ఉదయం లేచిన దగ్గర్నుంచి బండ బూతులు తిడుతూ వడ్డీ డబ్బులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పత్రిక విలేకరులకు మొరపెట్టుకుంది అదే గ్రామానికి చెందిన సత్యపురి పద్మ మాగి లక్ష్మణ్ కూడా పైన తెలిపిన వడ్డీ వ్యాపారస్తుల వద్ద బాధితురాలు వద్ద డబ్బులు తీసుకొనగా అధిక వడ్డీ వేసి ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపిస్తున్నారు. వారి ఇచ్చిన అసలు డబ్బులు అంతే ఉండగా వడ్డీ డబ్బులు పదింతలు వడ్డీలు కట్టామని మెడలో పుస్తెల తాళ్లు, చెవి దిద్దులు, భూమిపట్ట బుక్కులు పెట్టామని అయినా వదలట్లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని వారి నుండి మాకు ప్రాణమాన ఆస్తి రక్షణ కల్పించాలని బాధితులు కొడుతున్నారు.

# వీర కాశీపట్నం శివాలయంలో ఘనంగా కార్తిక పౌర్ణమి మహోత్సవాలు



## తండోపతండాలుగా కదిలి వచ్చిన భక్తజనం

## పులకించిన వీర కాశీపట్నం శివాలయం

తిరుమలాయపాలెం, నవంబర్ 15, ప్రజా జ్యోతి :ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో వీర కాశీపట్నం లో వెలసి ఉన్న అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తెల్లవారుజామున మూడున్నర గంటల నుండి విశేష అభిషేకాలు రుద్రహెూమం, రుద్రాభిషేకం వంటి పలు కార్యక్రమాలను కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించడం జరిగింది తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది మడికంటి వీరభద్రం స్వామి వారి పర్యవేక్షణలో ఉదయం 3 గంటలకు స్వామి వారి ప్రత్యేక పూజలు మూడున్నర గంటలకు, రుద్రహెూమం నాలుగు గంటలకు, రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించి స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తుల దర్శనార్థమై గుడిని శోభాయమానంగా స్వామివారిని దర్శించుకొని భక్తులు స్వామి వారి కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా భక్తులు దేవాలయ దర్శనం చేసుకొని దేవాలయంలో కార్తీక దీపాలు వెలిగించి కార్తీకమాసంలో మహిళలు ప్రత్యేకంగా నిర్వహించే దీపారాధన మహెూత్సవ కార్యక్రమాన్ని తెల్లవారుజామునే నిర్వహించడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రతిరోజు విశేషమైన పూజలతో భక్తులకు ఎంతో నమ్మకమైన బసవేశ్వర స్వామిగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ బసవేశ్వర స్వామి వారి దేవాలయంగా తిరుమలాయపాలెం మండలంలో ప్రత్యేకతలు ఏర్పరచుకున్న ఈ దేవాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయం ధర్మకర్తలు చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి, సుగుణమ్మ గురుమాత దంపతులు వీరి కుమారుడు మడికంటి శంకర్ స్వామి, నాగమణి ధర్మపత్ని తో ప్రతిష్టాత్మకంగా గుడిని వారే స్వయంగా నిర్మించి వారే ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గుడిని దినదిన అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ పండుగ పర్వదినాలలో ఎన్నో విశేషమైన పూజలు, మాస పూజలు, ఏకాదశి పూజలు, రుద్ర హెూమాలు ప్రతిరోజూ అభిషేకాలు కార్తీకమాసంలో ఇంకో ప్రత్యేక అభిషేకాలు రుద్రహెూమాలు లాంటివి చేయడం జరుగుతుంది. ఈరోజు ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి వారిని దర్శించుకునేటందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారు ఈ కార్యక్రమంలో వీర కాశీపట్నం శివాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ మడి కంటి వీరభద్ర స్వామి, సుగుణమ్మ గురుమాత, మడికంటి శంకర్ గురుస్వామి, నాగమణి ధర్మపత్ని, చామకూరి శ్రీకాంత్, ధర్మపత్ని అనూష, మడికంటి భూషయ్య, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, గంగుల లింగయ్య, చందావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాలోత్సవంలో అరుణోదయ మెరిట్ స్కూల్ కు ప్రథమ బహుమతి





పెనుబల్లి, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం మధిర గ్రామంలో రామభక్త కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ జాతీయస్థాయి బాలోత్సవంలో గ్రూప్ డాన్స్ లో ప్రథమ బహుమతి సాధించారు. సోలో డాన్స్ లో సంజన అనే విద్యార్థి ఫస్ట్ ప్రైజ్ సాధించారు. సోలో జూనియర్ కేటగిరీలో మాన్విశ్రీ థర్డ్ ప్రైజ్ సాధించారు. మధిరలో నిర్వహించే జాతీయస్థాయి బారోత్సవ నిర్వహణలో ప్రతి సంవత్సరం అరుణోదయ పాఠశాల విద్యార్థులు మొదటి ప్రైజ్ సాధించడం విశేషం. గెలుపొందిన విద్యార్థులను, పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణతో శిక్షణ ఇచ్చిన డాన్స్ మాస్టర్ సల్మా మేడం ను పాఠశాల కరస్పాండెంట్లు శ్రీను నాయక్, శంకర్, ప్రిన్సిపల్ వి వి ప్రసాద్ లు అభినందించారు.



## లారీతో గుద్ది చంపిన వ్యక్తి నీ రిమాండ్ కు తరలింపు: సీఐ డీ.మధు.




మధిర ఆర్సి ప్రజా జ్యోతి : 10 గంటలకు రామిశెట్టి దుర్గారావు, హెల్పర్ పింగళి మల్లారెడ్డి నాగపూర్ నుండి బయలుదేరి మంచిర్యాల, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మీదుగా తేదీ. 12.11.2024 రాత్రి 7 గంటలకు వైరా చేరుకున్నారు.అక్కడి నుండి మధిర మీదుగా కంచికచర్ల నుండి విజయవాడ వెళ్తామని వైరా నుండి వస్తుండగా వైరా దాటిన తర్వాత ముందు బండి పై వెళ్తున్న వ్యక్తిని మేము ఓవర్టేక్ చేసుకుని వస్తున్న క్రమంలో బండికి కొలికపోగు సోమయ్య టూవీలర్ కు కొద్దిగా తగిలిందని అనిపించింది.తర్వాత కొలికపోగు సోమయ్య ని ఓవర్డెక్ చేసుకుని వచ్చేస్తుండగా కొలికపోగు సోమయ్య లారీని వెంబడిస్తూ పాలడుగు క్రాస్ రోడ్డు వద్ద లారీని ఆపి లారీ డ్రైవర్ సోమయ్య మధ్య వాదన జరిగింది, అయినా లారీ డ్రైవర్ ఏమి పట్టించుకోకుండా మరల మధిర వైపు వస్తుండగా మరల సోమయ్య లారీని వెంబడిస్తూ కృష్ణాపురం గ్రామం వద్దకు వచ్చేసరికి అట్టి లారీని అడ్డగించి ఆపాడు అప్పుడు లారీ డ్రైవర్, క్లీనర్ లారీని ఆపి దిగివచ్చి ఎందుకు మమ్ములను ఆపుచున్నావు అని సోమయ్య అడుగగా లారీ డ్రైవర్ తో వాగ్వి వివాదం జరుగగా లారీ క్లీనర్ ను సోమయ్య చేతులలో నెట్టినాడు. తర్వాత అక్కడికి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులు వచ్చి వాళ్లకు సర్ది చెప్పుటకు ప్రయత్నించి కొద్ది దూరం వెళ్ళిపోయినారు, అప్పుడు సోమయ్య తో లారీ డ్రైవర్ చాలా దూరం వెళ్ళాలి.మాతో గొడవ పడొద్దు వెళ్లిపోమని చెప్పిన వినలేదు తర్వాత లారీ డ్రైవర్ లారీ ఎక్కి స్టార్ట్ చేసినా కూడా సోమయ్య లారీ ముందు నుంచి కదల్లేదు ఎంత చెప్పినా వినడం లేదని లారీ క్లీనర్ తొక్కింకుకొని పోనీ అనగా డ్రైవరు లారీని అతని పైనుంచి ఎక్కించగా తల పగిలి శరీరం చిద్రం కావటం వలన లారీ డ్రైవర్, క్లీనర్ అతను చనిపోయిడు అనుకొని అక్కడి నుండి వెళ్ళిపోయి దెందుకూరు గ్రామం దాటిన తర్వాత మూలమలుపు వద్ద యల్లమ్మ గుడి పక్కన దారిలో లారీని పెట్టి అక్కడి నుండి పారిపోయిరు, శుక్రవారం ఉదయం 11:00 గంటల సమయంలోన లారీని తీసుకువెళదామని నందిగామ నుండి నేరస్తులు లారీ వద్దకు రాగా లారీ డ్రైవర్, లారీ క్లీనర్ని అరెస్టు చేశాముఅన్నారు.

## ఫోక్ డాన్స్ లో ప్రథమ బహుమతి



ప్రజా జ్యోతి మధిర : శుక్రవారం రామభక్త కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ జాతీయస్థాయి బాలోత్సవంలో సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థిని ఫోక్ డాన్స్ లో ప్రథమ బహుమతి గెలుపొందినందుకు పాఠశాల హెచ్ఎం సిస్టర్ ని బేబీ అభినందించారు. ఈ ఫోక్ డాన్స్ కు కృషిచేసిన ఉపాధ్యాయులకు కంగ్రాజులేషన్స్ తెలియజేశారు.

# దోభీ ఘాట్ గ్రౌండ్‌ను పరిశీలించిన మంత్రి పొన్నం

**సికింద్రాబాద్ :** రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం నాడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిఖ్ విలేజ్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తో కలిసి దోభి ఘాట్ గ్రౌండ్‌ను పరిశీలించారు. గ్రౌండ్ ను స్పోర్ట్ కాంప్లెక్స్ చేయడానికి స్థల పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ , కంటోన్మెంట్ అధికారులు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలని డిఫెన్స్ ఉ రాష్ట్ర ప్రభుత్వం కోఆర్డినేట్ చేసుకొని ఎలివేటర్ కారిడార్ పై వేగవంతంగా అడుగులు ముందుకు వేసిందని అన్నారు. ఇక్కడి ఏరియా పైన పార్లమెంటు సభ్యుడుగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారికి అవగాహన ఉంది. ఈ ప్రాంతానికి సంబంధించి అభివృద్ధికి గణేష్ మంచి పాత్ర పోషిస్తున్నారు. కరీంనగర్ ఆదిలాబాద్ సిద్దిపేట ప్రాంత ప్రజలకు ఊరు నుండి రావడానికి ఎంత టైం పడుతుంది అల్వాల్ నుండి అంత టైం పడుతుంది. ఎలివేటర్ కారిడార్ కి శంఖు స్థాపన చేసుకున్నాం. మారెడ్ పల్లి వరకు మెట్రో అనుసంధానం ఉంది. దానిని ఎలివేటర్ కారిడార్ లో భాగంగా రోడ్డు ,హైవే ,మెట్రో ఒకేసారి నిర్మాణం ఉంటుంది.. మారేడు పల్లి నుండి అల్వాల్ పై వరకు ఎలివేటర్ కారిడార్ తో మెట్రో లింక్ అయి ఉంటే ట్రాఫిక్ లేకుండా ఇబ్బందులు ఉండవు . రవాణా పరంగా ఎలివేటర్ కారిడార్ ఉపయోగపడుతుంది. స్థల సేకరణ లో భాగంగా స్థలం బదులు నిధులు సెంట్రల్ లో వేస్తే ఏం ప్రయోజనం ఉండదు. ఎమ్మెల్యే ముఖ్యమంత్రి గాఆ నిధులను కంటోన్మెంట్ అభివృద్ధికి ఉపయోగించేలా చొరవ తీసుకున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ,రోడ్లు ఇతర అభివృద్ధి జరుగుతుంది. ఈ గ్రౌండ్ లో ఫుట్ బాల్ ఆటగాళ్ళు ఎంతోమంది వచ్చారు. ఈ గ్రౌండ్ ను స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అభివృద్ధి చేస్తమని అన్నారు. ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ పెడుతుంది. సికింద్రాబాద్ లో ఈ గ్రౌండ్ క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా మరింత అభివృద్ధి చేస్తం. కంటోన్మెంట్ తెలంగాణ ఏర్పడిన తరువాత మేము కూడా తెలంగాణ లోనే ఉన్నాం అనే విధంగా మా అభివృద్ధి ఉంటుంది. ఎవరికైనా 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ రాకపోతే సంబంధిత అధికారికి విజ్ఞాపన చేయండి కంటోన్మెంట్ ఏరియా లో కూడా తిరుమలగిరి లో కార్యాలయ పెట్టినాం. నెహ్రూ జయంతి సందర్భంగా తెలంగాణ భవిష్యత్ ఆస్తి అయినటువంటి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశాం. ప్రజా పాలన ఏర్పడి సంవత్సరం అయినా సందర్భంగా వార్షిక ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఎలివేటర్ కారిడార్ ఎంత పెద్దగా పెట్టుకుంటే అంత మంచిది. మా ప్రభుత్వం బ్రాడ్ వే లో తీసుకుందని అన్నారు. రోడ్డు కోసం 200 ఫిట్లు తీసుకుంటే వాళ్ళకి ఏం చేయాలనేదానిపై ముఖ్యమంత్రి గారి దగ్గరకు తీసుకుపోయాం. ఆ ప్రాంత ప్రజలకు అభివృద్ధికి సంబంధించిన అంశం. ఈటెల రాజేందర్ గారికి విజ్ఞప్తి అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజకీయాలు వద్దు . రాజేందర్ గతంలో మంత్రి గా చేశారు .వారికి అన్ని తెలుసు. గచ్చిబౌలి లో ఉన్న అభివృద్ధి ఇక్కడ కంటోన్మెంట్ ఏరియా లో లేదు. అభివృద్ధి జరుగుతుంది దానిని అడ్డుకోవద్దని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ల పైలెట్ ప్రాజెక్టు ప్రాసెస్ నడుస్తుంది. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కుల సర్వే లో మేము బ్యాంక్ అకౌంట్ అడగడం లేదు. మేము బ్యాంక్ అకౌంట్ ఉందా లేదా అని మాత్రమే అడుగుతున్నాం. కులం అవసరం లేదు చెప్పం అనుకుంటే 999 ఆప్షన్ ఉంది. ఈ సర్వే ఎవరికి వ్యతిరేకం కాదు .సర్వే జీవో నెంబర్ 10 ద్వారా ప్రభుత్వం సేకరిస్తుంది.ఎవరైనా ఎన్యుమరేటర్స్ ను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం. అర్హత ఉన్నవారందరికీ న్యాయం చేస్తాం. ఇప్పటికీ 30 శాతం సర్వే పూర్తైంది. భవిష్యత్ లో ఈ వర్గాలకు న్యాయం జరగాలని గొప్ప ప్రణాళిక తో ముందుకు పోతున్నాం. ఫిబ్రవరి 4 కేబినెట్ నిర్ణయం తీసుకుంది..16 అసెంబ్లీ లో తీర్మానం చేశాం. గతంలో కుల గణన సర్వే కు నిరసనలు చేసినవారు ఇప్పుడు ఎక్కడ చేయడం లేదు.. స్వాగతిస్తున్నారు. కుల సంఘాల నాయకులు మీ కులాలకు అవగాహన కల్పించడం. సర్వే ద్వారా సామాజిక రుగ్మతలు తొలగించవచ్చు. మేము నిరసనలకు ఎక్కడ వ్యతిరేకించడం లేదు.. మీరు నిరసనలు తెలుపుకోవచ్చు. చట్టాన్ని చేతిలో తీసుకుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుంది. సర్వే ద్వారా ఎలాంటి అపోహ లేదు . రాజకీయ కుట్ర చేసేవారు ఇలాంటి అపోహలు క్రియేట్ చేస్తున్నారు. సర్వే వల్ల ఏ పథకం కట్ కాదు..కొత్త పథకాలు వస్తాయని అన్నారు.

## ఫిలిప్పైన్స్‌లో సంగారెడ్డి విద్యార్థిని మృతి

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇంద్రేశంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పుట్టిన రోజునే ఓ మెడికో విద్యార్థినీ అనుమానాస్పదంగా మృతి చెంది అనంతలోకాలకు వెళ్లింది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ఇంద్రేశంకు చెందిన చింత అమృత్ రావు విద్యుత్ శాఖలో డీఈగా పనిచేస్తున్నారు. . ఏకైక కుమార్తె చింత స్నిగ్ధ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లింది. ఫిలిప్పీన్స్ దేశంలోని పెర్పెక్చువల్ హెల్ప్ యూనివర్సిటీ, మనీలా లో స్నిగ్ధ ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువు తోంది. పుట్టిన రోజున తెల్లవారు జామున 3 గంటల సమయంలో తమ కుమార్తె మృతిచెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. దీంతో ఆ కుటుంబంలో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విద్యా ర్థినీ తండ్రి చింత అమృత్ రావు మాట్లాడుతూ... తమ కుమార్తె సిగ్నధ ఉన్నత చదువుల కోసం పంపించడం జరిగింది. స్నిగ్ధ ఏప్రిల్ మాసంలో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి చలాకిగా ఉండేదన్నారు. ఫిలిపియన్స్ లో ఉన్న తన స్నేహితులు జన్మదిన విషెస్ తెలుపుదామని వెలి తలుపు తట్టిన తీయకపోవడంతో డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లి చూడగా విద్యార్థి అనుమాన స్పదగా మృతి చెంది ఉండడం చూసి స్నిగ్ధ తల్లిదండ్రులకు ఫోన్ చేసి తెలిపారు అన్నారు.

## అభినవ భగీరథునికి... అభినందనలు వెల్లువ.

-మొదటిపేజీ తరువాయి

కొనియాడారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందింది అంటే జలగం ముఖ్య నాయకులు, వారి తరువాత తుమ్మల ప్రధానమని ఎక్కడ ఏ పనులు చూసుకున్నా లైఫ్ లాంగ్ నిలబడే విధంగా ఆయన కార్యక్రమాలు ఉంటాయని, రోడ్లు పాఠశాలలు,త్రాగునీరు ఎక్కడ చూసినా ఏ మారుమూల గ్రామం చూసిన తుమ్మల అభివృద్ధి నిదర్శనమే కనిపిస్తుందని కొనియాడారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న రైతులకు ఏమి చేయాలి, ఖమ్మం జిల్లాలో సస్యశ్యామలం చేయాలంటే ఏమి చేయాలి అనే ఆలోచన లో వుంటారు అన్నారు. ఆయన చిరకాల వాంఛ కోరిక సీతారామ ప్రాజెక్ట్, గోదావరి జలాలతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని ఆయన కోరికను తీర్చుకున్న ఘనుడు, వేరే వ్యక్తులు అయితే అది సాధ్యం కాదని,ఖమ్మం జిల్లా అభివృద్ధికి ప్రదాతలుగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరావు వారి అండదండలు జిల్లాకు మెండుగా ఉన్నాయని, అభివృద్ధి విషయంలో ఎటువంటి రాజీ పడే పని కూడా లేదని ఆమె అన్నారు. వారి చరిత్ర స్థిరంగా ఉంటుందన్నారు. వారి అడుగుజాడలలో నేను నడుచుకుంటూ,ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, సేవ చేస్తున్నానని అన్నారు. తుమ్మల జన్మదిన సందర్భంగా మున్సిపల్ కార్మికులకు,నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,భాగానీరజ ప్రభాకర్ చౌదరి, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా, చలసాని సాంబశివరావు, డాక్టర్ నరసింహారావు,శివ వేణు,ఉడతనేని అప్పారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,రఫీ,సారధి రెడ్డి,కంటే నాగలక్ష్మి, తోటసుజలా రాణి, మందపాటి ముత్తారెడ్డి, రామారావు,షరీఫ్,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, వంగరి రాకేష్, యూనిస్,5 మండలాలు నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## అన్ని ఆధారాలతోనే కొడంగల్ నిందితులపై చర్యలు

**హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ దాడి విషయంలో అన్ని ఆధారాలతోనే భాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని... ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టడం లేదని మాజీ మంత్రి , ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. హైదరాబాద్ ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కార్పొరేటర్ లతో కలిసి కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు దానం అందజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలలో కూడా ఉద్దేశపూర్వకంగా కొంతమంది నాయకుల ఫోన్లు ట్యాపింగ్ కు గురయ్యాయని దానం తెలిపారు. వాటి ఆధారాలతోనే మాజీ ఎమ్మెల్యే లకు నోటీసులు ఇచ్చారన్నారు. ఫోన్ ట్యాపింగ్ లో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ వంటి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని... ప్రజా ప్రభుత్వంలో ఆలస్యం అయిన లబ్దిదారులకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని దానం స్పష్టం చేశారు.

## మల్లారెడ్డి మోసం చేసాడు

**హైదరాబాద్ :** బంధువే కదా అని నమ్మితే మాజీ మంత్రి మల్లారెడ్డి మోసం చేసాడని దోమల్ గూడాకు చెందిన బాధితుడు, 87 ఏళ్ల వృద్ధ రైతు కళ్లెం నర్సింహా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పించి ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితుడు మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, శామీర్పేట మండలం, యాడారం గ్రామంలో సర్వే నంబర్ 249,250 ఏ.23.26 ఎకరాల(23 ఎకరాల 26 గుంటలు) 1982 సం.లో తన కష్టార్జితంతో కొన్న భూమి ఉందన్నారు. అయితే ఈ భూమిని తాను కొంటానంటూ బంధువుల ద్వారా పలు మార్లు మల్లారెడ్డి అడిగాడని తెలిపారు.